నమస్తే తెలంగాణ
# నిజామాబాద్
5 | నిజామాబాద్, సోమవారం 19 ఫిబ్రవరి 2024 | NIZAMABAD

### వేడుకలు ఇలా..

- 20న ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ఠ, భేరి పూజ, దేవాతాహ్వానం, నిత్యాహోమం, బలిహరణం, హనుమంత సేవ
  21న నిత్యహోమం, బలిహరణం,
- మధ్యాహ్నం 2.01 గంటలకు సీతారామ
- చంద్రస్వామి కల్యాణోత్సవం, అశ్వసేవ
- 22న హోమం, బలిహరణం, సదస్యం, గరుడసేవ
- 23న రథప్రతిష్ఠ, రథహోమం, రథోత్సవం
- 24న పూర్ణాహుతి, స్వామివారి వనవిహారం (జాతర), చక్కెర తీర్థం, అవభృత స్నానం, గజవాహన సేవ
- 25న స్వామివారి నాగవెల్లి, ఉద్వాసనబలి, భూతబలి, నివేదన, ఏకాంత సేవ

### ఏర్పాట్లు పూర్తి..

తిరుకల్యాణోత్సవాలకు ఖిల్లా రామాలయంలో ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ జం గం శాంతయ్య, గ్రామపెద్దలు పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజూ విశేష పూజలు నిర్వహించనున్నట్లు ప్రధాన అర్చకులు సుమిత్ శర్మ దేశ్ పాండే తెలిపారు. వేడుకలకు ప్రముఖులు హాజరవుతారని, రథోత్సవం రోజు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి రానున్నట్లు పేర్కొన్నారు.



# గురుకుల విద్యార్థిపై దాష్టీకం

## పార్ట్‌టైం ఉపాధ్యాయుడి అసభ్యకర ప్రవర్తన
## విధుల్లోంచి తొలగింపు
## ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం

నిజాంసాగర్, ఫిబ్రవరి 18: నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిపై పార్ట్‌టైం ఉపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 13న రాత్రి విధు లు నిర్వహించే పార్ట్‌టైం ఉపాధ్యాయుడు బి. రాజు విద్యార్థులంతా నిద్రపోయే సమయంలో 10గంటలకు వచ్చి కాళ్లు నొప్పులుగా ఉన్నాయని విద్యార్థితో కాళ్లు పట్టించుకున్నాడు. అనంతరం టాయిలెట్ వెళ్దామంటూ బాత్‌రూంలోకి తీసుకెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించాడు. విద్యార్థి ఈ విషయాన్ని మరుసటి రోజు ఉదయం ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌కు చెప్పడంతో అతనిని విధుల నుంచి తొలగించినట్లు ఆదివారం తెలిసింది. ఈ విషయమై ప్రిన్సిపాల్ హెన్రీని వివరణ కోరేందుకు ఫోన్ చేయగా అందుబాటులో లేరు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. విద్యార్థితో అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు రాజును తొలగించామని, గతంలో కూడా అతనిపై ఆరోపణ వచ్చినట్లు తెలిపారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు వెట్టిచాకిరి చేయిస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని, విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**మితిమీరిన ఆగడాలు**

మూడు నెలల క్రితం సైతం పార్ట్ టైం ఉపాధ్యాయుడు బి.రాజుపై ఆరోపణలు వచ్చాయి. ఈ విషయాన్ని అప్పట్లో బయటికి రాకుండా ప్రిన్సిపాల్ చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. మూడు నెలల్లో మరో ఘటన జరగడంతో విద్యార్థులు గురుకుల పాఠశాలలో చదువుకునేందుకు భయపడుతున్నారు. ఇదేకాకుండా ఉపాధ్యాయులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, కొంతమంది రాత్రి సమయంలో మద్యం తాగి వస్తున్నారని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అలా దీక్షా నగరిలో..


- నేటి నుంచి డిచ్‌పల్లి ఖిల్లా రామాలయంలో ఉత్సవాలు
- తిరుకల్యాణోత్సవాలకు ముస్తాబైన ఆలయం
- వారంరోజులపాటు వేడుకలు
- 23న రథోత్సవం.. హాజరుకానున్న ప్రముఖులు

**రాములోరు పక్షం** రోజులు నివసించిన నేల..చారిత్రాత్మక నిలయం.. దీక్షానగరిగా పేరొందిన డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం ఉత్సవాలకు ముస్తాబయ్యింది. వారం రోజులపాటు నిర్వహించే తిరుకల్యాణోత్సవాలు నేటి నుంచి ప్రారంభంకానున్నాయి. సోమవారం సాయంత్రం పుణ్యాహవాచనం, అంకురార్పణ, ముత్సంగ్రహం, అఖండ దీపారాధనతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు మొదలుకానున్నాయి. వేడుకలను పురస్కరించుకొని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబుచేశారు.


డిచ్‌పల్లి, ఫిబ్రవరి 18 : చరిత్రకు ప్రతిబింబం 'ఖిల్లా రామాలయం'..చక్కని కళాత్మక శిల్పాలు, శతాబ్దాల కిందటి కళాచాతుర్యానికి, చరిత్రకు ప్రతిబింబంగా నిలుస్తున్నది. 16వ శతాబ్దంలో డిచ్‌పల్లి గ్రామానికి 50అడుగుల ఎత్తులో ఉన్న గుట్టపై ఈ రామాలయాన్ని నిర్మించారు. ద్వారాలపై ఉన్న నగిషీ గోపురాల మీద ద్రావిడుల సంప్రదాయ ప్రభావం కనిపిస్తున్నది. విజయనగర రాజుల శిల్పరీతిని చూపుతున్నది. ఆలయంలో 1947వ సంవత్సరం వరకు విగ్రహాలు ఉండేవికావు. డిచ్‌పల్లికి చెందిన గజవాడ చిన్నయ్య అప్పట్లో రాజస్థాన్ నుంచి సీతారామలక్ష్మణుల పాలరాతి విగ్రహాలను తెప్పించి ప్రతిష్టింపజేశారు. అప్పటి నుంచి ఈ చారిత్రాత్మక శిల్పకళా నిలయం రామాలయంగా ప్రసిద్ధిగాంచింది. గర్భగుడి మధ్యభాగంలో ఎత్తయిన రాతిసింహాసం ఉన్నది. ఆలయ గోడలపై గజకేసరి (ఏనుగు సింహాలు) చిత్రాలు మలచబడి ఉన్నాయి. 1971 వరకు డిచ్‌పల్లి సర్పంచ్‌గా ఉన్న గజవాడ చిన్నయ్య రామాలయ అభివృద్ధి కోసం కృషిచేశారు. నిత్యనైవేద్యం, పూజలు చేసేందుకు పూజారిని నియమించారు. పూజారి జీవనోపాధికి రెండు ఎకరాల భూమిని దేవాలయం పేర ఏర్పాటు చేశారు. ఆలయం కింద కుడివైపున రెండువందల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువును కూడా కాకతీయుల కాలంలోనే నిర్మించారు. చెరువు మధ్యలో ఉన్న మంటపం చూపరులకు ముచ్చట గొలుపుతున్నది. ఇక్కడ ప్రతిఏటా తెప్పోత్సవం నిర్వహించారు.



ఖిల్లా రామాలయ స్వాగత తోరణం



ఆలయ సమీపంలో ఉన్న చెరువులో మంటపం



ఖిల్లా రామాలయం



### ఏటా రెండుసార్లు కల్యాణోత్సవం..

ప్రతిఏటా మాఘశుద్ధ ఏకాదశి ఉంచి పాడ్యమి వరకు దేవాలయంలో ఉత్సవాలు జరుగుతాయి. త్రయోదశి రోజు సీతారాముల కల్యాణం నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకం. శ్రీరామనవమితో సహా సంవత్సరానికి రెండుసార్లు వైభవోపేతంగా జరిగే స్వామివారి కల్యాణోత్సవాలకు అశేషంగా భక్తులు హాజరై తరిస్తారు. మాఘశుద్ధ పౌర్ణమి రోజు రథోత్సవం నిర్వహిస్తారు. ఉత్సవ విగ్రహాలను డిచ్‌పల్లి మండలకేంద్రంలో ఊరేగిస్తారు.

# మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు

కామారెడ్డి, ఫిబ్రవరి 18 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మేడారం జాతరకు కామారెడ్డి ఆర్టీసీ డిపో నుంచి ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు 58 ప్రత్యేక సర్వీసులను నడిపిస్తున్నామని మేనేజర్ ఇందిర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సౌకర్యాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బస్సులు మేడారం వెళ్తున్నందున డిపో పరిధిలో రద్దీ తక్కువగా ఉన్న గ్రామాలకు తక్కువగా నడుపుతామని, ప్రజలు సహకరించాలని కోరారు.



# లక్ష్యంతో చదివితే విజయం మీదే..

- నిర్దిష్ట ప్రణాళికతో విద్యార్థులు ఎదగాలి-
- విద్యార్థుల భవిష్యత్తును మార్చే డ్యూయెల్ డిగ్రీలు..
- కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో వంద శాతం ప్లేస్‌మెంట్
- 'విద్యాలక్ష్మి' పోర్టల్ ద్వారా విద్యారుణాలు
- కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ హైదరాబాద్ బాచుపల్లి క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.కోటేశ్వరరావు
- ' ఇంటర్ తర్వాత ఉన్నత విద్యావకాశాలు' అంశంపై బోధన్‌లోని ఉషోదయ జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు
- నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' - కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా 'లక్ష్యం - 2024'



మాట్లాడుతున్న కేఎల్ డీమ్డ్ యూనివర్సిటి హైదరాబాద్ బాచుపల్లి క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.కోటేశ్వరరావు



అవగాహన సదస్సుకు హాజరైన విద్యార్థులు

బోధన్, ఫిబ్రవరి 18: లక్ష్యంతో చదివితే విజయం వరిస్తుందని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ హైదరాబాద్ బాచుపల్లి క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.కోటేశ్వరరావు అన్నారు. కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీకి ప్రతిష్టాత్మకమైన నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) గుర్తింపు లభించిందని, ఎన్ఐఆర్ఎఫ్ కేటగిరి – 1లో 28వ ర్యాంక్ పొందడంతో దేశంలోని అతి కొద్ది గొప్ప డీమ్డ్ యూనివర్సిటీల్లో ఒకటిదిగా తమ యూనివర్సిటీ నిలిచిందని పేర్కొన్నారు. బోధన్ పట్టణంలోని ఉషోదయ జూనియర్ కళాశాల క్యాంపస్‌లో 'నమస్తే తెలంగాణ', 'తెలంగాణ టుడే' – కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 'ఇంటర్మీడియెట్ తర్వాత ఉన్నత విద్యావకాశాలు' అనే అంశంపై 'లక్ష్యం – 2024' పేరిట ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. మామూలు యూనివర్సిటీలకు, డీమ్డ్ యూనివర్సిటీలకు చాలా తేడా ఉందన్నారు. డీమ్డ్ యూనివర్సిటీలు విద్యార్థుల్లోని సృజనాత్మకత, ఆవిష్కరణల శక్తిని వెలుగులోకి తీసుకువస్తాయని పేర్కొన్నారు. కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో విద్యార్థులు చదివితే వారి కలలు సాకారం అవుతాయని, దేశంలో అత్యున్నత విద్యాప్రమాణాలతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న యూనివర్సిటీగా కేఎల్‌యూకు పేరు వచ్చిందన్నారు. విద్యార్థులు తమ ఉన్నత చదవుల కోసం సరైన యూనివర్సిటీని ఎంపిక చేసుకోవాలని, ఆ యూనివర్సిటీలో క్రమశిక్షణ ఎలా ఉం ది.. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్, ఇంటర్న్‌షిప్, ఉన్నత చదువులతో కూడిన ఫ్యాకల్టీ ఉందా లేదా.. తదితర అంశాలపై ఆలోచించాలని సూచించారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్, పరిశోధనలకు కేఎల్ విద్యావిధానంలో మంచి అవకాశం ఉందని, క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ప్రక్రియ డిగ్రీ మొదటి సంవత్సరం నుంచే ప్రారంభమవుతుందని, నాల్గో ఏడాదిలో ప్లేస్‌మెంట్ లభించి క్యాంపస్‌లో చదవకుండానే ఇంటర్న్‌షిప్ చేస్తూనే డిగ్రీని పూర్తిచేయవచ్చని వివరించారు. ఇంజినీరింగ్ మాత్రమే విద్యకాదని, బైపీసీ, కామర్స్ తదితర కోర్సులు తక్కువకాదని, అన్ని కోర్సులకూ డిమాండ్ ఉందని అన్నారు. ఏం చదవామన్నది కాకుండా ఎలా చదివామన్నది... విద్యార్థులకు ఏ కోర్సులో ఇష్టముంటుందో.. ఆ కోర్సును చిత్తశుద్ధితో పూర్తిచేస్తే వారు జీవితంలో రాణించగలుగుతారన్నారు. కేఎల్ యూనివర్సిటీలో బీపీసీ విద్యార్థులు సైతం ఇంజినీరింగ్ కోర్సులను అభ్యసించే అవకాశముందని డాక్టర్ అత్యున్నత విద్యార్హతలు కలిగిన ఫ్యాకల్టీ కేఎల్ యూలో ఉందని, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. కేఎల్ యూనివర్సిటీలో నాలుగేండ్ల డిగ్రీ కోర్సులతో అమెరికా తదితర విదేశాల్లో ఉన్నత విద్యకు అవకాశం వెంటనే లభిస్తుందన్నారు. కేఎల్ యూనివర్సిటీలో చదువుకునేందుకు 'విద్యాలక్ష్మి' పోర్టల్ ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు పొందవచ్చని తెలిపారు. మెరిట్ విద్యార్థులకు తమ యూనివర్సిటీలో స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నామన్నారు. సివిల్ సర్వీస్ పరీక్షలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు కేఎల్‌యూలో ప్రత్యేకమైన అకాడమీ ఉందన్నారు. కేఎల్ యూలో ఇంగ్లిష్‌లోనే కాకుండా జపనీస్, స్పానిష్, ఫ్రెంచ్, చైనీస్ ఫారిన్ లాంగ్వేజీల్లో ఏదో ఒక లాంగ్వేజ్‌లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. టీ హబ్‌తో యూనివర్సిటీకి ఎంతో అనుబంధం ఉందన్నారు. 1980లో విజయవాడలో ప్రారంభమైన కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో 50కు పైగా కోర్సులు ఉన్నాయని, 2018లో హైదరాబాద్ లోని హజీజ్‌నగర్‌లో, 2023లో హైదరాబాద్ లోని బాచుపల్లిలో యూనివర్సిటీ క్యాంపస్‌లు ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు.

**డ్యూయెల్ డిగ్రీలతో ఉజ్వల భవిష్యత్తు**

కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఒకేసారి రెండు డిగ్రీలు చదివే అవకాశం ఉందని డాక్టర్ కోటేశ్వరరావు తెలిపారు. ఈ డ్యూయల్ డిగ్రీలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. మల్టీ నేషనల్ కంపెనీల్లో డ్యూయెల్ డిగ్రీలు చదివినవారికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 'లక్ష్యం–2024' కార్యక్రమం ఏర్పాటుకు అవకాశం కల్పించిన ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ సూర్యప్రకాశ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ఉషోదయ మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్‌రెడ్డి, ఉషోదయ జూనియర్ కళాశాల (బాలురు) ప్రిన్సిపాల్ ప్రసాద్, 'నమస్తే తెలంగాణ' సీనియర్ మేనేజర్ (ప్రకటనల విభాగం) కడార్ల శ్రీకాంత్, బోధన్ ఆర్సీ ఇన్‌చార్జి సాగిరాజు బలరామరాజు పాల్గొన్నారు.





### లక్కీ డ్రా విజేత మేత్రి కల్పన

ఉషోదయ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు 'లక్కీ డ్రా' నిర్వహించారు. ఈ లక్కీ డ్రాలో ఎం.కల్పన అనే అనే విద్యార్థిని ఎంపికవగా.. ఎల్.కోటేశ్వరరావు, వి.సూర్యప్రకాశ్ బహుమతిని అందజేశారు.





### ఫస్టియర్ టాపర్లకు బహుమతులు

ఫస్టియర్ ఇంటర్మీడియెట్‌లో బాలికల విభాగంలో టాపర్‌గా నిలిచిన ఎన్.అంకిత, బాలుర విభాగంలో టాపర్‌గా నిలిచిన ఫర్హాన్‌లకు కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ తరపున ఈ కార్యక్రమంలో బహుమతులను అందజేశారు.

## శ్రద్ధగా చదవడమే ప్రధానం

### – ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ సూర్యప్రకాశ్



అన్ని కోర్సులు మంచివేనని, ఏ కోర్సులో ఆసక్తి ఉంటే అదే కోర్సును విద్యార్థి ఎంపికచేసుకోవడమే కాకుండా, ఆ కోర్సును శ్రద్ధగా చదవాలని బోధన్ పట్టణంలోని ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ వి.సూర్యప్రకాశ్ అన్నారు. ఏ కోర్సు చదవామన్నది కాదు.. ఎలా చదవామన్నదే ప్రధానమని, అన్ని కోర్సులకు సమాజంలో డిమాండ్ ఉందని తెలిపారు. కేఎల్ యూనివర్సిటీ, నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో చాలా విషయాలను తమ విద్యార్థులు తెలుసుకున్నారన్నారు. కేఎల్ యూనివర్సిటీలో వివిధ బ్రాంచ్‌లు ఉన్నాయని, ఎంపీసీనే కాకుండా ఆర్ట్స్, కామర్స్‌కు సంబంధించిన కోర్సులు ఉన్నాయన్నారు. విద్యార్థులు ఈ అవగాహన సదస్సు ద్వారా తాము ఎంపికచేసుకునే కోర్సుల విషయమై ఒక అవగాహనకు వచ్చారన్నారు. ఒకప్పుడు చదువుకోవడం చాలా కష్టమని, ప్రస్తుతం చదువుకోవడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం మూస పద్ధతిలో డిగ్రీలు చదవడమన్నది లేదని, డిగ్రీలో ఒక కోర్సులోని విద్యార్థులు దానితో పాటే మరో కోర్సును చదవడానికి అవకాశం ఏర్పడిందన్నారు. తమ విద్యాసంస్థల డిగ్రీ విద్యార్థులకు అన్ని యూనివర్సిటీల సందర్శన కార్యక్రమాన్ని ఏర్పాటుచేయబోతున్నామని, ఆ సందర్భంగా కేఎల్ యూనివర్సిటీ క్యాంపస్‌కు కూడా వారిని తీసుకువస్తామని అన్నారు. తమ క్యాంపస్‌లో ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినందుకు కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీకి, వర్సిటీ బాచుపల్లి క్యాంపస్ ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు, 'నమస్తే తెలంగాణ' యాజమాన్యానికి సూర్యప్రకాశ్ కృతజ్ఞతలు తెలిపారు

### ఎన్నో కొత్త కోర్సుల గురించి తెలిసింది



మా కళాశాలలో కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ, నమస్తే తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సుతో మాకు ఎన్నో కొత్త కోర్సుల గురించి తెలిసింది. కొన్ని కోర్సుల విషయంలో సందేహాలు తొలగిపోయాయి. ఒకేసారి రెండు డిగ్రీలు చదవవచ్చన్న విషయం గతంలో మాకు తెలియదు. డ్యూయెల్ డిగ్రీల గురించి తెలుసుకున్నాం.

**- ఎం.శిరీష, ఎంపీసీ సెకండియర్, ఉషోదయ జూనియర్ కళాశాల**

### సందేహాలను తీర్చుకున్నాం..



ఈ అవగాహన సదస్సు మాకు ఎంతో ఉపయోగపడింది. నాకు ఇంట్రస్ట్ ఉన్న ఒక కోర్సు గురించి అడిగి తెలుసుకున్నాను. దీంతో నా డౌట్ క్లియర్ అయింది. బోధన్‌లాంటి ప్రాంతంలో ఇటువంటి సదస్సు పెట్టడంతో నాలాంటి విద్యార్థినులకు ఎంతో ఉపయోగం జరిగింది. ఉన్నత చదువులపై ఉన్న భయం తొలగిపోయింది.

**-మాలోత్ కల్పన, ఎంపీసీ సెకండియర్, ఉషోదయ జూనియర్ కళాశాల**

### డ్యూయెల్ డిగ్రీలపై అవగాహన వచ్చింది..



మా కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంతో మాకు డ్యూయెల్ డిగ్రీలపై అవగాహన కలిగింది. ఇది మంచి కార్యక్రమం.. ఇటువంటి సదస్సులతో కొత్త విషయాలు తెలుసుకోవచ్చు. కేఎల్ యూనివర్సిటీ గొప్పతనం తెలుసుకున్నాం. భవిష్యత్తు ప్రణాళిక ఎలా ఉండాలన్నదానిపై క్లారిటీ వచ్చింది.

**-ఎస్.హర్షిణి, ఎంపీసీ సెకండియర్, ఉషోదయ జూనియర్ కళాశాల**